విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాషపై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం
శ్రీ సత్యసాయి
5
బుధవారం 02 జూలై 2025

# గుంతకల్లు నియోజకవర్గ వైసీపీ విస్తృత స్థాయి సమావేశం



గుంతకల్లు, జులై 1 (అనంత ప్రభ)

గుంతకల్లులో వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం

'రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో' పోస్టర్లు ఆవిష్కరించిన వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి, అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ మంత్రి శైలజానాథ్ తదితరులు

'చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ..' కార్యక్రమంపై అవగాహన కల్పించిన నాయకులు

అనంత వెంకటరామిరెడ్డి కామెంట్స్ :

– గుంతకల్లులో ఏ పార్టీ గెలిస్తే ఆ పార్టీ అధికారంలోకి వస్తుంది. రానున్న ఎన్నికల్లో వైసీపీ గెలవడమే లక్ష్యంగా పని చేయాలి.

– 2029లో అధికారంలోకి రాగానే పొలిటికల్ గవర్నెన్స్ ఉంటుంది. ఇది జగన్ మాట.

– అధికారం కోసం కాదు.. ప్రజలకు మంచి చేయడం కోసం మన పార్టీని అధికారంలోకి తీసుకురావాలి.

– 2024 ఎన్నికల్లో మనకు 40 శాతం ఓట్లు వచ్చాయి. 11 సీట్లే వచ్చాయి. కానీ ఎక్కడా కుంగిపోలేదు. ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నాం. రైతాంగం సమస్యలు, విద్యుత్ చార్జీల పెంపు, ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ఆందోళనలు చేశాం.

– ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం.. అధికారంలోకి వచ్చాక వెన్నుపోటు పొడవడం చంద్రబాబుకు అలవాటు. కూటమి విజయం సాధించి ఏడాది పూర్తయిన సందర్భంగా చంద్రబాబు మోసాలను వివరిస్తూ "వెన్నుపోటు దినం" కూడా చేశాం.

– చంద్రబాబు ఎన్నికల ముందు సూపర్ సిక్స్‌తో పాటు 143 హామీలు ఇచ్చారు. ఈ పథకాల విలువ అక్షరాలా రూ.81 వేల కోట్లు. ఏడాదిగా ఈ ప్రభుత్వం ప్రజలకు రూ.81 వేల కోట్లు బకాయి ఉంది.

– వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేయడం వల్లే తల్లికి వందనం పథకాన్ని అమలుల్లోకి తెచ్చారు. అది కూడా పూర్తి స్థాయిలో అందించలేదు.

– హామీలపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారు.

– చంద్రబాబుకు జగన్ ఫోబియా పట్టుకుంది. అందుకే జగన్‌ను, వైఎస్ఆర్‌సీపీని భూస్థాపితం చేస్తానంటున్నాడు. పడుకున్నా.. నిద్రలేచినా చంద్రబాబుకు జగనే గుర్తుకొస్తున్నాడు. జగన్నామస్మరణ చేయనిదే చంద్రబాబుకు పొద్దుగడవదు.

– కేసులుకు ఎవరూ భయపడొద్దు.. గుంతకల్లు ఎమ్మెల్యే జయరాం గతంలో జగన్ మంత్రివర్గంలో పని చేశారు. కానీ నేడు వైసీపీ కార్యకర్తలను బెదిరిస్తున్నారు. జయరాంను కర్నూలులో కొడితే గుంతకల్లులో పడ్డారు. ఇక్కడ కొడితే ఆలూరు కాదు.. రాజకీయంగా ఎక్కడా స్థానం ఉండదు.

– కార్యకర్తలు ఎవరూ భయపడొద్దు. విభేదాలు ఉంటే పక్కన పెట్టండి.

– పోలీసుల బెదిరింపులకూ ఎవరూ భయపడొద్దు. చట్టం అందరికీ వర్తిస్తుంది.

– ప్రజాస్వామ్యపద్ధతిలో ఎంతవరకైనా వెళ్తాం. అధికార పార్టీ నేతలు పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకుని వెళ్తున్నారు. భవిష్యత్‌లో పోలీసులపై కేసులు పెడతాం. మీరు చేసే అన్యాయాలపై కేసులు పెడతాం. మిమ్మల్ని కూడా కోర్టుకు లాగుతాం.

– పోలీసులు మీ విధులను సక్రమంగా నిర్వర్తించండి. ఎస్పీ, డీఐజీలు చెప్పినట్టు పోలీసులు నడుచుకోవాలి. అంతేగానీ ఎమ్మెల్యేలు చెప్పినట్లు కాదు..

– రాష్ట్రంలో టీడీపీ ఎమ్మెల్యేలు మద్యం వ్యాపారాల్లో మునిగిపోతున్నారు. బెల్టు షాపులు విచ్చలవిడిగా పెట్టారు. చివరకు చిన్న పిల్లలను కూడా మద్యానికి బానిస చేస్తున్నారు.

– గుంతకల్లు నియోజకవర్గంలోని ఒక్కో మండలంలో ఒక్కో షాడో ఎమ్మెల్యేను పెట్టుకుని అధికారం చలాయిస్తున్నారు.

– కూటమి నాయకులు ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్ధానాలు ప్రజలకు వివరించాలి. జగన్ పాలనకు, చంద్రబాబుకు మధ్య తేడాను తెలియజేయాలి.

– జగన్ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ఈ ప్రభుత్వం అటకెక్కించింది.

– ప్రతి కార్యకర్త ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను తెలియజేయాలి.

– పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడానికి అందరూ పని చేయాలి.

– వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా మనమంతా కలిసికట్టుగా ముందుకెళ్దాం.

## శ్రీ రుషింగమయ్య శ్రీరంగరాల విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి



శింగనమల, జూన్ 1 (అనంతప్రభ)

శ్రీ రుషింగమయ్య శ్రీరంగరాల విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని సింగనమల మండలం తాసిల్దార్ వినతి పత్రం అందజేసిన .. శ్రీ రంగరాయల సేవా సమితి సభ్యులు జక్కల రామ్ చరణ్ యాదవ్.

సింగనమల మండల కేంద్రంలోని ఇవాళ గ్రీవెన్స్ లో సింగనమల మండల తాసిల్దార్ సింగనమల మండలం జాతీయ రహదారి సర్కిల్ నందు మహాముని రుషింగమయ్య ,మరియు శ్రీ రంగ రాయునిచెరువు నిర్మాణ కర్త శ్రీ రంగరాయణి విగ్రహ ప్రతిష్ట కొరకు వీరి జ్ఞాపకార్థంగా ఋషశ్రీంగ మహాముని, శ్రీరంగరాల విగ్రహాలు, వారి పేరు మీద అన్నదాన ఆశ్రమ కొరకు ప్రభుత్వం స్థలం కేటాయించాలని తాసిల్దారు వినతిపత్రం అందించడం జరిగింది సింగనమల మహా మహా చరిత్ర గలన ప్రాంతము అయినందున జాతీయ రహదారి సిక్స్ వే, కొడాలి

అనంతపురం నుండి సింగనమలకు వచ్చే రోడ్డు సర్కిల్ నందు, రుశస్లింగముని శ్రీ రంగరాయల సర్కిల్ గా పేరు పెట్టాలని ప్రభుత్వం ఈ స్థలంలో సింగనమల చెరువు నిర్మించిన శ్రీ రంగరాయల, విగ్రహం మరియు,

, అన్నదాన ఆశ్రమం కొరకు ప్రభుత్వ భూమి నీ మంజూరి చేయుదని ప్రభుత్వ అధికారులకు మరియు ప్రజా ప్రతినిధులకు ఎన్నోసార్లు వినతిపత్రం ఇవ్వడం జరిగినది, జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే తాసిల్దార్ ఎన్నోసార్ల అర్జీ రూపంగా ఇవ్వడం జరిగింది

ఈ కార్యక్రమంలో శ్రీ రంగరాయల రుషశ్రీంగ ముని సేవా సంఘం సమితి, సభ్యులు జక్కల రామ్ చరణ్ యాదవ్, గురు స్వామి, నారాయణస్వామి, పెద్ద రాముడు, లక్ష్మీనారాయణ రామాంజనేయులు, వెంకటేష్, పుల్లయ్య, నల్లప్ప, జయరాముడు, హాయ్ కటు రైతులు మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఆఫీస్ నుండి ఆత్మకూరు వెళ్లడంలో ఆంతర్యం ఏమిటి..?

- రైతు సమస్యలను పట్టించుకునే దేవరు
- నూతన వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల కావాలంటే
- రైతులు అప్పుల పాలు కావాల్సిందేనా..
- ఆఫీస్ కి అని చెప్పి ఆత్మకూరు .. కా..?
- ఏది నిజం... ఏది అబద్ధం




కూడేరు, జూలై 1 (అనంత ప్రభ)

కూడేరు మండల వ్యాప్తంగా వేల మంది రైతులు ప్రధానంగా విద్యుత్ వ్యవసాయ మోటార్లపై ఆధారపడి పలు పంటలు వేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉంటారు. అరకోర వర్షాలతో భూగర్భ జలాలు అడుగంటి నప్పుడు సమృద్ధిగా నీరు లభ్యం కానీ పక్షంలో రైతు నూతన బోర్ల వేసుకోవడం ద్వారా వ్యవసాయానికి అదనపు విద్యుత్ కనెక్షన్, లేదా ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తులు కోసం విద్యుత్ కార్యాలయానికి రైతులు వెళ్లడం అనేది మనమంతా సాధారణంగా చూస్తూనే ఉంటాం... అలాంటి తరుణంలో మండల కేంద్రంలోని విద్యుత్ అధికారి వింత వైఖరిని ప్రదర్శిస్తున్నట్లు సమాచారం, ప్రజలకు, రైతులకు అందుబాటులో లేకపోవడం, విధి నిర్వహణలో అలసత్వం ఒకవేళ విద్యుత్ కార్యాలయానికి వచ్చినా మధ్యాహ్నానికే విధుల నుండి వెళ్లిపోవడం దాంతో మండలంలోని రైతులకు మరియు విద్యుత్ కార్యాలయానికి దిక్కెవరు అన్నట్టుగా వ్యవహారం తయారైంది. రైతుల సమస్యలు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రైతులకు ప్రభుత్వం సబ్సిడీతో అందిస్తున్న ట్రాన్స్ఫార్మర్ సైతం పూర్తి ధర కు ముట్ట చెబుతున్నట్టు సమాచారం, నూతన వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల కావాలన్నా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల, మరమ్మతుల చేయించుకోవాలన్నా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు రైతులను పట్టిపీడిస్తున్నట్లు గా విద్యుత్ అధికారుల వ్యవహారం తయారైందని రైతులు నూతన ట్రాన్స్ఫార్మర్ల కోసం నానా అవస్థలు పడుతు విద్యుత్ కార్యాలయం చుట్టూ తిరిగి తిరిగి బేజారి చేసేదేమీ లేక చివరికి విద్యుత్ అధికారులకు ఫార్మలిటీస్ గా ముట్ట చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. దాంతో ట్రాన్స్ఫార్మర్ కావాలంటే అప్పుల పాలు కావాల్సిందేనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,విషయం ఏమిటంటే విద్యుత్ అధికారి విధుల నిర్వహణలో విద్యుత్ కార్యాలయానికి వచ్చినట్టు వచ్చి మధ్యాహ్నం 12 దాటింది అంటే చాలు విధులను బహిష్కరించి రైతుల సమస్యలను గాలికి వదిలి ఆత్మకూరుకు వెళ్లడంలో ఆంతర్యం ఏమిటి అని రైతులు, ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నట్లు సమాచారం, దాంతో ఏది నిజమో.. ఏది అబద్ధమో.. ప్రజలకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉంది

## రూ.200 ఉన్న పింఛన్ ని 4వేల వరకు చేసింది ముఖ్యమంత్రి చంద్రబాబే



రాప్తాడు, జులై 1 (అనంత ప్రభ)

గత ప్రభుత్వానికి.. ఈ ప్రభుత్వంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన తేడాను ప్రజలు గమనించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. రాప్తాడు మండలం బుక్కచర్ల గ్రామంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. స్థానిక టీడీపీ నాయకులు, అధికారులతో కలసి ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందజేస్తూ.. ప్రతి నెల సచివాలయ సిబ్బంది ఇంటికి వస్తున్నారా లేదా అని ఆరా తీశారు. 15వేల పింఛన్ అందుకున్న నల్లప్ప ఇంటికి వెళ్లి ఆయన్న పరామర్శించి.. పింఛన్ అందజేశారు. ఆ తర్వాత అతని ఇంట్లోనే ఎమ్మెల్యే సునీత స్వయంగా టీ చేసి.. అందరికీ అందజేశారు. అనంతరం స్థానిక పాఠశాలలో విద్యార్థులకు రాధాకృష్ణ పాఠశాల కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు కొన్ని సమస్యల్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. చెరువులో విద్యుత్ లైన్ ఉందని చెప్పగా.. అది మార్చడానికి అనుమతులు, అంచనాలు సిద్ధం చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించారు. నెల రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ రెండు వందలు ఉన్న పింఛన్ ను నాలుగు వేలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. గతంలో పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి 5వేలు మాత్రమే ఇచ్చే వారని.. దానిని 15వేలు చేశారన్నారు. ఒక్క రాప్తాడు నియోజకవర్గంలోనే 46వేల 628మందికి ప్రతి నెల 21కోట్ల రూపాయలు పింఛన్లు అందిస్తున్నట్టు చెప్పారు. అలాగే తల్లికి వందనం కింద 40కోట్ల రూపాయలు విద్యార్థుల తల్లుల అకౌంట్లలో జమ చేశారన్నారు. పిల్లలకు 5కోట్లరూపాయల విలువ చేసే విద్యా కానుక కిట్లు అందజేశామన్నారు. ఇన్ని మంచి కార్యక్రమాలు చేస్తున్న ఈ ప్రభుత్వానికి, గత ప్రభుత్వానికి తేడా గమనించాలన్నారు. ఈనెలలో అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తారని.. వచ్చే నెలలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం కూడా అమలవుతుందన్నారు. మనం చేస్తున్న ఈ మంచి ప్రతి కార్యకర్త, బూత్ ఇన్ ఛార్జి ఇంటింటికీ వెళ్లి వివరించాలన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మనం ఏం చేశాం.. రానున్న రోజుల్లో ఏం చేయబోతున్నాము, ఇంకా ఎవరికైనా పథకాలు అందలేదా వంటి అన్ని అంశాలు తెలుసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. మరోవైపు టీడీపీ హయాంలో వచ్చిన జాకీ పరిశ్రమను తోపు సోదరులు కమీషన్ల కోసం బెదిరించి వెళ్లగొట్టారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు జాకీ స్థానంలో రేమండ్ ను తీసుకొచ్చామని ఎమ్మెల్యే సునీత తెలిపారు..

## మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవతో ధర్మవరం పట్టణానికి బీసీ ప్రీ-మెట్రిక్ హాస్టల్ మంజూరు



ధర్మవరం, జులై 1 (అనంత ప్రభ)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి చొరవ, దృష్టితో ధర్మవరం పట్టణానికి బీసీ విద్యార్థుల కోసం ప్రీ-మెట్రిక్ హాస్టల్ మంజూరు అయ్యింది. బీసీ వర్గానికి చెందిన విద్యార్థుల శ్రేయస్సు దృష్టిలో ఉంచుకొని ఈ హాస్టల్‌ను త్వరితగతిన ప్రారంభించేందుకు చర్యలు వేగవంతమయ్యాయి. ఈరోజు మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, బీసీ వెల్ఫేర్ శాఖ అధికారులతో కలిసి హాస్టల్ భవనం ఏర్పాటుకు అనుకూలమైన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం హరీష్ బాబు మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరానికే హాస్టల్ ప్రారంభించి విద్యార్థులను చేర్చుకోవాలని లక్ష్యంగా పనిచేస్తున్నాం. ముఖ్యంగా ధర్మవరం పట్టణానికి దూరంగా ఉన్న గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు ఇది ఎంతో అనుకూలంగా ఉండబోతోంది అని పేర్కొన్నారు. ఈ హాస్టల్ ద్వారా బీసీ విద్యార్థులకు నాణ్యమైన వసతి, భోజన సదుపాయాలు, మరియు చదువుకు అనుకూలమైన వాతావరణం కల్పించబడనుంది. ఇది విద్యారంగంలో సమానత్వాన్ని నెలకొల్పే దిశగా ముందడుగు కాగా, బీసీ వర్గాల విద్యార్థుల భవిష్యత్‌కు బలమైన భూమికను అందించనుంది. బీజేపీ నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సామాజిక న్యాయం, విద్యా ప్రోత్సాహానికి కట్టుబడి పనిచేస్తోందని, ఈ హాస్టల్ మంజూరు దానికి నిదర్శనమని నేతలు హరీష్ బాబు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ శాఖ అధికారులు, రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్ర, ఆకులేటి వీరనారప్ప, సుబ్బారావు పేట పవన్ కుమార్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సుపరి పాలనలో తొలి ఏడాది కరపత్రాలు విడుదల చేసిన ఎమ్మెల్యే అమిలినేని



కళ్యాణదుర్గం, జులై 1 (అనంత ప్రభ)

కళ్యాణదుర్గం రాష్ట్ర కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా ప్రతి గ్రామంలో పర్యటించి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని అందుకోసం జులై 2 నుంచి పల్లె బాట కార్యక్రమం నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల కరపత్రాలను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు, టీడీపీ సీనియర్ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ కన్వీనర్లు, క్లస్టర్, యూనిట్ ఇంచార్జ్ లతో కలసి ప్రజావేదికలో విడుదల చేశారు. నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీ అధ్యక్షులు, గ్రామ కమిటీ సభ్యులు, సాధికార మిత్రలు, యూనిట్, క్లస్టర్ ఇంచార్జ్ లు సమన్వయం చేసుకుని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను తెలియజేయాలని అలాగే గ్రామ స్థాయిలో నెలకొన్న సమస్యలను కూడా తెలుసుకుని వాటి పరిష్కారం కోసం పనిచేయాలని సూచించారు.